TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 137 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.11.12.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## మాట ఇచ్చా - వెయ్యి కోట్లతో వచ్చా




హైదరాబాద్/అమృత్ తెలంగాణ: ఉస్మానియా యూనివర్సిటీ నాణ్యమైన విద్యను అందించడం ద్వారానే ఆత్మగౌరవం దక్కుతుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీని ప్రపంచస్థాయి వర్సిటీగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజాప్రభుత్వం ముందుకెళ్తున్నదని ప్రకటించారు. నెలరోజుల క్రితం తాను ఇచ్చిన మాట ప్రకారం యూనివర్సిటీకి రూ. వెయ్యి కోట్ల నిధులు కేటాయిస్తూ జీవో కాపీతో ఇక్కడకు వచ్చానని స్పష్టం చేశారు. యూనివర్సిటీలో వెయ్యి అధ్యాపకుల పోస్టులను భర్తీ చేసుకునేందుకు సెర్చ్ కమిటీ ఏర్పాటు చేసుకోవాలనీ, దానిలో రాజకీయ జోక్యం లేకుండా తాను చూస్తానని హామీనిచ్చారు. కులం అడ్డుగోడల్ని ఇంటిగ్రేటెడ్ స్కూళ్లతో బద్దలు కొడతామని చెప్పారు. బుధవారం హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు.

అంతకుముందు ఉస్మానియా యూనివర్సి టీకి సంబంధించిన ప్రతిపాదిత మాస్టర్ ప్లాన్, డిజైన్స్‌పై విద్యార్థుల అభిప్రాయాలు, సూచనల కోసం ప్రత్యేక క్యూఆర్ కోడ్‌ను ఆయన విడుదల చేశారు. వాటి ఆధారంగానే తుది నిర్ణయాలు తీసుకుంటామని తెలిపారు. తాను ఓయూకి వెళ్తానంటే విద్యార్థులు అడ్డుకుంటారనీ, వెళ్లొద్దని చాలా మంది సూచించారని తెలిపారు. తాను మాత్రం ధైర్యం కాదు అభిమానం ఉంటే చాలనీ, వర్సిటీలోని యువమిత్రుల అభిమానంతో ఓయూ భవిష్యత్తు ప్రణాళికలు రచించేందుకు ఇక్కడకు వచ్చానని స్పష్టం చేశారు. తెలంగాణ మట్టికి చైతన్యం ఎక్కువ అని చెబుతూ.. జల్, జమీన్, జంగిల్ కోసం కొమ్రం భీమ్ చేసిన పోరాటాన్నీ, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం దొరల గడీలను బద్దలు కొట్టిన సాయుధ పోరాట చరిత్రలను ప్రస్తావించారు. ఆరుదశాబ్దాలైనా తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరకపోవడం తోనే మలిదశ ఉద్యమం ఓయూ, కేయూల నుంచి ప్రారంభమైందని గుర్తుచేశారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు, కేంద్ర మాజీ మంత్రి జైపాల్‌రెడ్డి, జార్జిరెడ్డి, ప్రజాయుద్ధనౌక గద్దర్ లాంటి మేధా వులను ఓయూనే అందించిందని గుర్తుచేశారు.

చీడపీడల్ని ఎలా వదిలించాలో తెలుసు

తాను గుంటూరులో చదువుకోలేదనీ, సర్కారుబడిలో చదువుకున్నాను కాబట్టే గూడుపుఠాణీలు తెల్వదని సీఎం చెప్పారు. ఇంగ్లీష్ భాషనే మాట్లాడని చైనా, జర్మనీ, జపాన్ దేశాలు నేడు ప్రపంచాన్ని ఏలుతున్నాయని ప్రస్తావిం చారు. చైనా తన అప్పులు తీర్చాలని అమెరికా మీద ఒత్తిడి తెస్తే ఆ దేశాన్ని రాసిచ్చినా ఆ అప్పు తీరదని అన్నారు. ఇంగ్లీష్ రావట్లేదనే బెంగ పెట్టుకోవద్దనీ, ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నాలెడ్జి వేరు, కమ్యూనికేషన్ వేరనే విషయాన్ని విద్యార్థులు గుర్తించాలని సూచించారు. గుంటూరులో చదువుకున్నవాళ్లు పేదరికాన్ని బెంజి కార్లలో వెళ్లి చూసిరావొచ్చ న్నారు. తనకు ఇంగ్లీషు భాష రాకపోవచ్చుగానీ, పేదల మనస్సు చదవడం, వారికి సంక్షేమం అందేలా పరిపాలించడం వచ్చునని తెలిపారు. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

రెండేండ్లలో చేసింది ఇదే..

ఆసుకవి అందెశ్రీ రచించిన జయ జయమే తెలంగాణ గీతాన్ని గత పాలకులు తొక్కిపెడితే తాము అధికారంలోకి రాగానే రాష్ట్ర గీతంగా గుర్తించామని రేవంత్‌రెడ్డి చెప్పారు. బహుజన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించుకుని జాతికి అంకితం చేశామన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసి సామాజిక న్యాయం చేశామన్నారు. వందేండ్లుగా బయటకు తీయని బీసీ లెక్కలను తేల్చేందుకు కులగణన చేశామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కులగణన చేపట్టే పరిస్థితులు కల్పించడంలో విజయం సాధించామన్నారు. వందల ఎకరాల్లో ఫామ్ హౌజ్‌లు కట్టుకున్నోళ్లు పదేండ్లలో దళితులకు మూడెకరాల భూమిని ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. తాము భూమి ఇవ్వకపోవచ్చుగానీ అందరికీ నాణ్యమైన విద్య అందించడం, తెలంగాణ ఆత్మగౌరం పెంచడం, పేదలకు సంక్షేమం అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.

స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేండ్లు అవుతున్నా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పేరిట వేర్వేరు హాస్టళ్లు పెట్టి ఆ పిల్లలను అక్కడే చదివిస్తే వారి ఆలోచనలు ఎలా మారుతాయి? వివక్ష ఎలా పోతుంది? అని ప్రశ్నించారు. మనుషుల మధ్య వివక్ష పోవాలని ఆకాంక్షించారు. కులం అడ్డుగోడల్ని బద్దలు కొట్టేందుకు నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ పాఠశాలను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఆ పాఠశాలల ద్వారా ఆయా సామాజిక తరగతులకు చెందిన దాదాపు మూడు లక్షల మంది విద్యార్థులు ఒకే చోట చదువుకునే అవకాశం ఏర్పడుతుందనీ, వివక్షను రూపుమాపేందుకు ఇది ఒక మార్గమని చెప్పారు. రెండేండ్లలో ఏం చేశారు అని ప్రశ్నిస్తున్నవారికి ఇవి కనిపించడం లేదా? అని అడిగారు.

విద్యార్థుల్లో అవసరమైన నాలెడ్జిని, స్కిల్స్‌ను అందించేందుకు స్కిల్ ఇండియా యూనివర్సిటీని ఏర్పాటు చేశామనీ, అందులో ఒక డైరెక్టర్లుగా ఉన్న ఆనంద్ మహీంద్రా, దేవయ్యలను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఇంజినీరింగ్ చదివిన పిల్లలకు దరఖాస్తులు నింపలేకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. సరైన స్కిల్స్ లేకపోవడం వల్లే మన పిల్లలు ఉద్యోగాలకు దూరం అవుతున్నారని చెప్పారు. దానికోసమే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామన్నారు. 2036 నాటికి ఒలింపిక్స్‌లో తెలంగాణ నుంచి క్రీడాకారులు గోల్డ్‌మెడల్స్ సాధించాలనే లక్ష్యంతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసుకున్నామన్నారు. స్టార్టప్‌లు ఏర్పాటు చేసేవారికి, పరిశోధనలు చేసేవారికి సహాయం చేసేందుకు రూ.వెయ్యి కోట్ల కార్పస్ ఫండ్‌ను కేటాయించామని తెలిపారు. తాను వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినోడిననీ, తెలంగాణకు పట్టిన చీడపీడల్ని ఏ విధంగా పారదోలాలో తనకు తెలుసన్నారు.

రెండేండ్లలో ఓయూ సమస్యల్ని పరిష్కరిస్తాం

కొందరు పదేండ్లుగా ఓయూని నిర్వీర్యం చేయాలని చూశారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. తాను మాత్రం రెండేండ్లలో ఉస్మానియా విశ్వవిద్యాలయం సమస్యల్ని పరిష్కరిస్తానని హామీనిచ్చారు. ఓయూలోని వెయ్యి అధ్యాపక పోస్టుల భర్తీ కోసం సెర్చ్ కమిటీని ఏర్పాటు చేసుకుని ముందుకెళ్లాలని గ్రీన్ సిగల్ ఇచ్చారు. పైరవీకారులు సూచించే టీచర్లకు ఉద్యోగాలు ఇవ్వకండి. విద్యార్థుల భవిష్యత్తు, జీవితాలతో ఆటలాడుకోకండి అని సూచించారు. ప్రొఫెసర్ల పోస్టుల కోసం మంత్రులు, ప్రజాప్రతినిధులెవరైనా పైరవీలు చేస్తే వారి ఉద్యోగాలు ఊడగొడ్తానని హెచ్చరించారు. పిల్లలను ప్రయోజనకారులుగా తీర్చిదిద్దే వారినే టీచర్లుగా నియమించాలని విజ్ఞప్తి చేశారు. రాజకీయ పార్టీల ఉచ్చుల్లో పడి చదువులను ఆగం చేసుకోవద్దని సూచించారు. అదే సమయంలో తెలంగాణ ప్రయోజనాల కోసం కొట్లాడాలన్నారు.

ఇక్కడ చదువుతున్న విద్యార్థులు భవిష్యత్తులో మేధావులు, డాక్టర్లు, లాయర్లు, రాజకీయ నాయకులుగా మారి ప్రపంచాన్ని నడిపించాలని ఆకాంక్షించారు. నిబద్ధతతో ఉండండి..కష్టపడండి అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. సభలో ఓయూ వీసీ కుమార్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ చింతకింది కాశీం మాట్లాడారు. మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, వేం నరేందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి, ఉస్మానియా యూనివర్సిటీ వీసీ కుమార్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ చింతకింది కాసీం, ప్రొఫెసర్ కోదండరామ్, ఎమ్మెల్సీలు అద్దంకి దయాకర్, బల్మూరి వెంకట్, మాజీ ఎంపీలు కేకే, వీహెచ్, ప్రొఫెసర్ ఆకునూరి మురళి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ దేవసేన, గంటా చక్రపాణి, గణపతిరెడ్డి, సుబ్రమణ్యం, తిరుపతిరావు, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఓయూలో నిరుద్యోగుల నినాదాలు

సీఎం రేవంత్‌రెడ్డి తన ప్రసంగాన్ని ముగించుకుని వెళ్తున్న సమయంలో కొంతమంది నిరుద్యోగులు 'సీఎం డౌన్ డౌన్' అంటూ నినాదాలు చేశారు. అటువైపు వెళుతున్న ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌ను ఉద్దేశించి 'మీకు ఉద్యోగాలు వచ్చాయి..మాకు ఉద్యోగాలు ఎక్కడ ? జ్యాబ్ క్యాలెండర్ ఏమైంది?' అని ప్రశ్నించారు. పోటీ పరీక్షల కోసం సన్నద్ధమవుతున్నా నోటిఫికేషన్లు విడుదల చేయకపోవడం ఎంతవరకు సమంజసమని అడిగారు. ఈ సందర్భంగా పలువురు ఓయూ కాంట్రాక్టు ఉద్యోగులు, అధ్యాపకులు మీడియాతో మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించాలని చాలాసార్లు సీఎంను వేడుకున్నా, కనీసం వాటి ప్రస్తావన కూడా చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఓయూలోని బీఆర్ఎస్‌వీ, ఏబీవీపీ, మాలమహానాడు అనుబంధ విద్యార్థి సంఘాల నేతలను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు.

## మూడో విడతలో 394మంది సర్పంచ్‌లు ఏకగ్రీవం

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో 394 సర్పంచ్, 7,916 వార్డు స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. 3,752 పంచాయతీలు, 28,406 వార్డులకు చివరి దశలో నిర్వహించే ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల తుది వివరాలను బుధవారం ఎన్నికల సంఘం అధికారులు వెల్లడించారు. సర్పంచ్ స్థానాలకు అత్యధికంగా నల్లగొండలో 42, ఆ తర్వాత సంగారెడ్డిలో 27, కామారెడ్డిలో 26 ఏకగ్రీవమయ్యాయి. అత్యల్పంగా కొమురంభీం ఆసీఫాబాద్, హన్మకొండ, ములుగు జిల్లాల్లో ఒక్కో స్థానం చొప్పున గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయని ఎన్నికల సంఘం తెలిపింది. వార్డుల వారీగా మూడో దశలో మొత్తం 36,434 వార్డుల్లో 7,916 ఏకగ్రీవమయ్యాయి.

అత్యధికంగా ఆదిలాబాద్‌లో 736, ఆ తర్వాత నల్లగొండలో 596, నిజామాబాద్‌లో 490, అత్యల్పంగా హన్మకొండలో 71, ఆ తర్వాత ములుగులో 78, యాదాద్రి భువనగిరిలో 93 వార్డులు ఏకగ్రీవమైనట్టు ఎన్నికల సంఘం తెలిపింది. 112 వార్డు స్థానాల్లో నామినేషన్లు దాఖలు కాలేదు. మొత్తం 4,157 పంచాయతీల్లో 394 సర్పంచ్ స్థానాలు ఏకగ్రీవం కాగా, 11 స్థానాల్లో నామినేషన్లు దాఖలు కాలేదు. దీంతో 3,752 గ్రామాల్లో ఎన్నికలు జరగనున్నాయి. సర్పంచ్ పదవి కోసం ఒక్కో స్థానానికి 3.2 చొప్పున, వార్డులకు ఒక్కో స్థానానికి 2.3 చొప్పున సగటున అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఈ లెక్కన సర్పంచ్ బరిలో 12,246 మంది అభ్యర్థులు నిలిచారు. నామినేషన్ల ఉపసంహరణ అనంతరం తుది జాబితాను ప్రకటించి ఆల్ఫాబేటికల్ వారీగా ఎన్నికల గుర్తులను కేటాయించారు. డిసెంబర్ 17న ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి వరకు పోలింగ్, అనంతరం ఫలితాలను ప్రకటిస్తారు.

11 గ్రామాలు ఎన్నికలకు దూరం




రాష్ట్రంలో మూడోదశలో ఎన్నికలు జరుగుతున్న 3,752 పంచాయతీల్లో 11 గ్రామాలు ఎన్నికలకు దూరంగా ఉన్నాయి. నాగర్‌కర్నూల్ జిల్లాలో 6, కొమురం భీం ఆసీఫాబాద్ జిల్లాలో 2, ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఒక్కో గ్రామంలో పోటీకి అభ్యర్థులెవరూ ముందుకు రాలేదు. అలాగే 36,640 వార్డులకు గాను 112 వార్డుల్లో కూడా ఎవరూ పోటీకి ఆసక్తి చూపక పోవడంతో ఒక్క నామినేషన్ దాఖలు కాలేదని ఈసీ తెలిపింది. అత్యధికంగా నాగర్ కర్నూల్ జిల్లాలో 44, ఆ తర్వాత కామారెడ్డి జిల్లాలో 13, ఖమ్మం 9, ఆసీఫాబాద్ 8, మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాల్లో 7 చొప్పున, నామినేషన్లు వేసేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఆదిలాబాద్‌లో 5, మంచిర్యాలలో 4, కొత్తగూడెం, గద్వాలలో 3 చొప్పున, మహబూబాబాద్, నిర్మల్‌లో 2 చొప్పున, మెదక్, ములుగు, పెద్దపల్లి, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో 1 చొప్పున వార్డుల్లో నామినేషన్లు దాఖలు కాలేదు.

## ఢిల్లీలో ముఖ్యమంత్రి



హైదరాబాద్‌బ్యూరో :అమృత్ తెలంగాణ: సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ వెళ్లారు. గ్లోబల్ సమ్మిట్ నిర్వహణ, సక్సెస్, వచ్చిన పెట్టుబడుల వివరాలను పార్టీ అధిష్టానానికి వివరించేందుకే ఆయన ఢిల్లీ వెళ్లినట్టు సమాచారం. పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో అక్కడే ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ సహా పార్టీ అగ్రనేతల్ని కలిసి గ్లోబల్ సమ్మిట్ వివరాలు తెలుపనున్నారు. అలాగే ప్రధాని నరేంద్రమోడీని కూడా కలిసే అవకాశాలు ఉన్నట్టు సమాచారం. బుధవారం రాత్రి ఢిల్లీలో రాజ్యసభ సభ్యుడు, సీనియర్ నాయకులు శరద్ పవార్ నివాసంలో ఏర్పాటు చేసిన ప్రయివేటు కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరయ్యారు. అక్కడే రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీని మర్యాదపూర్వకంగా కలిశారు.

## గ్లోబల్ సమ్మిట్ అట్టర్‌ఫ్లాప్

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణ రైజింగ్-2047 పేరుతో నిర్వహించిన గ్లోబల్ సమ్మిట్ అట్టర్‌ఫ్లాప్ అయ్యిందని మాజీమంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. పెట్టుబడులపై కట్టుకథలు చెప్పి గ్లోబల్ సమ్మిట్‌కు రూ.కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. విజన్ డాక్యుమెంట్‌లో విజన్ లేదనీ, దాన్ని చేరుకునే మిషన్ లేదనీ, అది విజన్ డాక్యుమెంట్ కాదనీ, 'విజన్ లెస్' డాక్యుమెంట్ అని బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. క్యూర్, ప్యూర్, రేర్ అంటూ సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణను కొల్లగొడుతున్న చోర్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్లోబల్ సమ్మిట్ ఒప్పందాల వెనుక చీకటి ఒప్పందాలు, అంకెల గారడీ తప్ప ప్రజలకు పనికొచ్చే పనులు ఏవీ లేవని తెలిపారు. రెండేండ్లుగా రూ.కోట్లు ఖర్చు చేసి తిరిగిన దేశాలు, నిర్వహించిన సమ్మిట్స్ ద్వారా మొత్తం ఎన్ని రూ.కోట్ల పెట్టుబడులు వచ్చాయి? అందులో ఎన్ని కంపెనీలు స్థాపించబడ్డాయి, ఎంత మంది తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయో దమ్ముంటే శ్వేతపత్రం విడుదల చేయాలని బహిరంగ సవాల్ విసిరారు. కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి గురించి గ్లోబల్ సమ్మిట్ వేదికగా టోనీ బ్లెయిర్, దువ్వూరి సుబ్బారావు ఇచ్చిన కితాబు రేవంత్ రెడ్డికి చెంపపెట్టు అని తెలిపారు. అది గ్లోబల్ సమ్మిట్ లాగా లేదనీ, భూములు అమ్ముకునేందుకు ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ ఎక్స్‌పో లాగా ఉందని ఆరోపించారు. రెండేండ్ల పాలన వైఫల్యాల నుంచి దృష్టి మరల్చడానికి రేవంత్‌రెడ్డి చేసిన పబ్లిసిటీ స్టంట్ గ్లోబల్ సమ్మిట్ అని తెలిపారు. 18 రాష్ట్రాల సీఎంలు, ఐదు వేల మంది విదేశీ ప్రతినిధులు




వస్తరని ప్రకటించారనీ, మంత్రులు పోయి ఒక్కో ముఖ్యమంత్రికి స్వయంగా ఆహ్వాన పత్రికలను అందించారని గుర్తు చేశారు. కనీసం ఒక్క ముఖ్యమంత్రి రాలేదనీ, ఐదు వేల మంది విదేశీ ప్రతినిధుల్లో ఎక్కువ మంది రాలేదని తెలిపారు. ఏఐసీసీ నేతలు కూడా రాలేదనీ, ఒక్క డీకే శివకుమార్ తప్ప కాంగ్రెస్ ఎంపీలు కూడా రాలేదని పేర్కొన్నారు. అది గ్లోబల్ సమ్మిట్ కాదనీ, లోకల్ సమ్మిట్ అని అట్టర్‌ఫ్లాప్ పొలిటికల్ షో అని తెలిపారు. ఫార్మా సిటీ పక్కన ఉన్న భూములు ముందుగానే సీఎం బినామీలతో కొనిపించి లే అవుట్లు చేసి రెడీగా పెట్టుకున్నారని పేర్కొన్నారు.

## ఆటో కార్మికులను మోసం చేసిన ప్రభుత్వం

రాజన్న సిరిసిల్ల : అమృత్ తెలంగాణ: కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో కార్మికులను మోసం చేసిందని, ఆటో డ్రైవర్లకు బాకీ ఉన్న రూ.1560 కోట్లను తక్షణమే చెల్లించాలని మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. బుధవారం సిరిసిల్లలో నిర్వహించిన ఆటో డ్రైవర్లకు ఆత్మీయ భరోసా కార్యక్రమంలో భాగంగా ఇన్సూరెన్స్ (ప్రమాద బీమా) బాండ్లను కేటీఆర్ పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయకుంటే హైదరాబాద్‌లో మహా ధర్నాకు దిగుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆటో అన్నలతో బీఆర్ఎస్‌కు ఉన్న అనుబంధం కొత్తది కాదని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, కేసీఆర్ ఆమరణ దీక్ష చేసినప్పుడు, రాష్ట్రవ్యాప్తంగా కదిలిన సబ్బండ వర్గాల్లో ఆటో డ్రైవర్లు కూడా ముందుండి పోరాడారని గుర్తు చేశారు. ర్యాలీలు తీసి కేసీఆర్‌కు మద్దతుగా నిలబడ్డారన్నారు. వారి పాత్ర పోరాటంలో మరువలేనిదన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కార్మికుల పట్ల తన ప్రేమను చాటుకున్నారని తెలిపారు. ఆటో అన్నలకే కాకుండా, రాష్ట్రంలోని సుమారు 7 లక్షల మంది ఆటో కార్మికులకు, అడగకుండానే, మ్యానిఫెస్టోలో పెట్టకుండానే రూ.5 లక్షల ప్రమాద బీమాను



కల్పించారని వివరించారు. కేసీఆర్ రైతు బీమాను తీసుకొచ్చి ఆదర్శంగా నిలిచారని చెప్పారు. రాష్ట్రంలో మార్పు, మార్పు అంటూ వచ్చిన వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో మోసం ఎలా ఉంటుందో రెండేండ్లలో ప్రజలకు అర్థమైందని అన్నారు. రైతులు, యువత, మహిళలు సహా అందరినీ 420 హామీలతో మోసం చేశారని, రైతు రుణమాఫీ విషయంలో అబద్ధాలు చెబుతూ, దేవుళ్లపై అబద్ధపు ఒట్లు పెడుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, చల్మెడ తుల ఉమా, జిందం చక్రపాణి, బొల్లి రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యాత్మక ప్రాంతాల్లో వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళినీ నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి సమస్యాత్మక ప్రాంతాల్లో వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళినీ నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మొదటి విడత గ్రామపంచాయితీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు. పౌరులందరూ ఓటు హక్కు వినియోగించాలని, తమ వెంట 18 ఫోటో గుర్తింపు పత్రాల్లో ఏదైన ఒకటి వెంటతీసుకెళ్లాలనీ తెలిపారు. జిల్లాలోని 21 సమస్యాత్మక ప్రాంతాల్లోనీ 46 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ ద్వారా పోలింగ్ సరళినీ కలెక్టరేట్ సమావేశ మందిరం నుండి పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ పరిశీలనలో శిక్షణ కలెక్టర్ సలోని చబ్రా, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరు మండలాల్లో నిషేధాజ్ఞలు అమల్లోకి

### మద్యం దుకాణాలు మూసివేత - 11న తొలి విడత పోలింగ్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఆదిలాబాద్ జిల్లాలో గ్రామపంచాయతీ తొలి విడత ఎన్నికలు డిసెంబర్ 11వ తేదీ (గురువారం) ఉదయం 7:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు జరుగనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేందుకు కీలక ఆదేశాలు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, గాదిగూడ, సిరికొండ, ఇచ్చోడ మండలాల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులు నిన్న సాయంత్రం 5:00 గంటలలోపు ప్రచారం ముగించారు. ప్రచారం ముగిసిన తరువాత బహిరంగ సభలు, ర్యాలీలు, మైక్ అనౌన్స్‌మెంట్లు, మోటార్‌షోలు వంటి ఏ విధమైన కార్యక్రమాలకు కూడా కఠినంగా నిషేధం విధించబడింది ఎన్నికల ప్రశాంతత దృష్ట్యా, సంబంధిత ఆరు మండలాల్లో Sec.163 BNSS ప్రకారం నిషేధాజ్ఞలు నిన్న సాయంత్రం 5 గంటల నుంచి అమల్లోకి వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది ఒకచోట గుమిగూడడం నిషేధం. శాంతిభద్రతల విషయంలో ఎటువంటి రాజీ ఉండదని హెచ్చరించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం ప్రచారం ముగిసిన వెంటనే, ఆరు మండలాల్లోని మద్యం దుకాణాలు, బార్లు పూర్తిగా మూసివేయాలని ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు. పోలింగ్, ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయన్నారు. డిసెంబర్ 11న పోలింగ్ అనంతరం, అదే రోజు మధ్యాహ్నం తర్వాత మండల కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు జరగడంతో ఫలితాలు ప్రకటించబడతాయని తెలిపారు. ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాత వాతావరణంలో జరుగేందుకు అన్ని శాఖలు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనలు గౌరవించి ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వం అందించే ఉచిత శిక్షణలను సద్వినియోగపరుచుకొని విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు.





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి: ప్రభుత్వం అందించే ఉచిత శిక్షణలను సద్వినియోగపరుచుకొని విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ చౌరస్తా సమీపంలోని ఉర్దూ భవన్ లో మైనార్టీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఉర్దూ మీడియం విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఉచిత టెట్ శిక్షణ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ, మైనార్టీ విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలనే ఉద్దేశ్యంతో ఉచిత శిక్షణను అందిస్తున్నామని, పట్టణం కేంద్రంలో నిర్వహిస్తున్నందున ఎక్కువ సంఖ్యలో అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళా అభ్యర్థులు టెట్ కోచింగ్ కు రావడం అభినందనీయమని, ప్రభుత్వ ఉద్యోగాలు ప్రతి ఒక్కరికి రావని, కానీ శిక్షణతో ప్రయివేట్ రంగంలో సైతం ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పొందవచ్చన్నారు. నిత్యం తరగతులకు హాజరవుతు వచ్చే డీఎస్సీలో అత్యధిక మంది ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. అదే విధంగా ఉర్దూ భవన్లో లైబ్రరీ ఏర్పాటుతో పాటు ఇతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అంతకుముందు ఉర్దూ భవన్ లో ప్రత్యేక నిధులతో చేపట్టిన మరమ్మత్తులను మైనారిటీ సంక్షేమ అధికారి కలీం కలెక్టర్ కు వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల సంక్షేమ అధికారి శ్రీనివాస్, అధికారులు, ట్రైనర్లు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికల తొలి దశ పోలింగ్ సందర్భంగా నిర్మల్ జిల్లా జనరల్ ఆబ్జర్వర్ ఐయేష మస్రత్ ఖానం





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి మంగళవారం పెంబి మండలంలోని యాపాలగూడ గ్రామపంచాయతీ ని సందర్శించారు. పోలింగ్ సిబ్బంది నదిని దాటి పోలీస్టేషన్లకు చేరుకునే ప్రాంతాన్ని ఆమె స్వయంగా పరిశీలించారు. యాపాలగూడలో పోలింగ్ బూత్‌కి చేరుకునే మార్గంలో వాగు ఉండడం వల్ల, స్థానికంగా తయారు చేసిన థర్మాకోల్ పడవను ఉపయోగించి సిబ్బందిని సురక్షితంగా తరలించే ఏర్పాట్లు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఏర్పాట్లను ఆబ్జర్వర్ సమగ్రంగా పరిశీలించి, సిబ్బంది ప్రయాణం ఎటువంటి ప్రమాదం లేకుండా జరుగాలన్న దిశగా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రేపే మొదటి విడత పోలింగ్ జరగనున్న నేపథ్యంలో, సిబ్బందికి రవాణా, భద్రత, కమ్యూనికేషన్ వంటి

అన్ని ఏర్పాట్లు ఖచ్చితంగా సిద్ధంగా ఉండాలని ఆమె స్థానిక ఎన్నికల నిర్వాహకులకు ఆదేశించారు. నదిని దాటే ప్రాంతంలో తగినంత సిబ్బంది, లైఫ్ జాకెట్లు, సపోర్ట్ రోప్స్ వంటి ఏర్పాట్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. పోలింగ్ సిబ్బంది ఎటువంటి ఇబ్బంది లేకుండా బూత్‌లకు చేరుకునేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆబ్జర్వర్ స్పష్టం చేశారు.

## మొదటి దశ గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి మొదటి దశ గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం ఖానాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని, జిల్లా ఎస్పీ జానకి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు అందరూ ప్రశాంతంగా ఉండి, ఎన్నికల ప్రక్రియను సజావుగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ కొరకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేశామని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ఓపికగా ఉండాలని అన్నారు. అన్ని ఫారములను తప్పులు లేకుండా పూరిస్తూ, ఓటింగ్ సరళి వివరాలను పంపాలని చెప్పారు. ఓట్ల లెక్కింపు,ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియలు పారదర్శకంగా చేపట్టాలని అన్నారు. కౌంటర్ల వారీగా తిరుగుతూ, అన్ని పోలింగ్ ప్రతులు, ఫారములు, ఇతర ఎన్నికల సామాగ్రి ఆయా రూట్ల, పోలింగ్ కేంద్రాల వారిగా అందయో లేదో ఎన్నికల విధులు నిర్వహించబోయే అధికారులను అడిగి తెలుసుకున్నారు. తప్పనిసరిగా ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు సమయానికి భోజనం అందించాలని అన్నారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలను తీసుకున్నామని అన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ పరిశీలనలో మండల ప్రత్యేక అధికారి (సిపిఓ) జీవరత్నం, డీఈవో భోజన్న, తహసిల్దార్ సుజాత, ఎంపీడీఓ రమాకాంత్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల వెబ్ కాస్టింగ్ ను నిశితంగా పరిశీలించాలి: జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత ఎన్నికలు జరగనున్న పోలింగ్ కేంద్రాలలో ఏర్పాటుచేసిన వెబ్ కాస్టింగ్ తీరును నిశితంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు బుధవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ పర్యవేక్షణను, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా వెబ్ కాస్టింగ్ పర్యవేక్షణ విధులు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో వెబ్ కాస్టింగ్ ప్రక్రియ అత్యంత కీలకమని అన్నారు. తప్పనిసరిగా షిఫ్టులవారీగా పోలింగ్ సిబ్బంది, పోలింగ్ ఏర్పాట్లను, రేపటి రోజున పోలింగ్ ప్రక్రియను పర్యవేక్షించాలని తెలిపారు. వెబ్ కాస్టింగ్ లో లోపాలు తలెత్తితే వెంటనే ఆయా పోలింగ్ కేంద్రాల అధికారులను సంప్రదించి, వెబ్ కాస్టింగ్ పునరుద్ధరణ అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు.

ఈ వెబ్ కాస్టింగ్ పర్యవేక్షణలో డిపిఓ శ్రీనివాస్, ఈడిఎం నదీమ్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు సూర్యారావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ విద్యార్థుల మెస్ బిల్లులు చెల్లించాలని మంత్రికి వినతి

మిర్యాలగూడ :అమృత్ తెలంగాణ: సంక్షేమ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు మెస్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందజేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మెస్ బకాయిలు నెలలు గడుస్తున్న విడుదల చేయకపోవడంతో విద్యార్థులకు సరైన పోషకాహారం అందడం లేదని ఎనిమిది నెలల నుంచి బకాయిలు చెల్లించకపోవడం సరి కాదన్నారు. కాస్మెటిక్ చార్జెస్ జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన బిల్లులు ట్రెజరీలో సబ్మిట్ చేసి రెండు నెలలకు పైగా అవుతున్నా కూడా ఇప్పటివరకు విద్యార్థుల అకౌంట్లో డబ్బులు పడలేదనీ పార్ట్ టైం వర్కర్లకు 12,196 రూపాయల జీతం ఉ ంటుందన్నారు. వీరికి కూడా మే, జూన్, జూలై మూడు నెలలకు బడ్జెట్ ఇచ్చిన హెడ్ ఆఫ్ ఎకౌంట్ ఇన్ వ్యాలిడ్ అని వస్తున్నదన్నారు. విద్యార్థులను వర్కర్లను వార్డెన్లను ఆదుకోవాలని వినతి పత్రంలో కోరారు.



## బాధిత కుటుంబాలకు పరామర్శించిన మోహన రావు పాటిల్



మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుంటున్న ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న దృశ్యం

నిర్మల్ జిల్లా ముదోల్ డిసెంబర్ 10 అమృత్ తెలంగాణ ముధోల్ మండల కేంద్రము లోని తారొడ గ్రామములో, షాదుల్ల ఖాన్‌లి మహజిత్ ఖాన్‌లి , మ్యాధల గంగాన్న దొడ్డి పోసానిలి అనారోగ్య కారణంగా మరణించారు, ఈ విషయాన్ని తెలుసుకొని ప్రజా ట్రస్టు చైర్మన్ మోహన్ రావు పటేల్, వారిని పరామర్శించి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు గ్రామస్థులతో పాటు బాధిత కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు .

## ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధిలో ముందుంచుతా

పెద్దవూర : తనను ఆశీర్వదించి గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి లో ముందు ఉంచుతామని బసిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి పోలే లత అంజిబాబు అన్నారు. బుధవారం గ్రామం లో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహస్తూ మాట్లాడారు. గ్రామంలో ప్రతి ఆడబిడ్డ పెళ్ళికి గ్రామ కళ్యాణలక్ష్మి పథకం పేరిట 5016 లు,ప్యూరీ ఫైడ్ వాటర్ ప్లాంట్ఏర్పాటు చేసి సురక్షిత మంచి నీటిని అందించడం, గ్రామంలో ప్రతి స్థంబానికి సోలార్ విద్యుత్ లైట్ ఏర్పాటు చేయండం,మన గ్రామంలో సి.సి. కెమరాల ఏర్పాటు చేస్తామని తెలిపారు. ప్రతినెల గ్రామసభ నిర్వహించి సమస్యలను పరిష్కరించడం, ప్రతి 6 నెలలకు ఒకసారి ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించి, ఉచితంగా మందుల పంపిణి రైతులకు ప్రతి 6 నెలలకు ఒక సారి వ్యవసాయ అధికారులతో పంటలపై అవగాహన సదస్సులు నిర్వహిస్తా మని తెలిపారు.

# కష్టపడి ఎదిగిన ధర్మపురి చంద్రశేఖర్ ను మావల సర్పంచ్ గా భారీ మెజారిటీతో గెలిపించండి : సర్పంచ్ ఎన్నికల ప్రచారం బోరంచు శ్రీకాంత్ రెడ్డి




ప్రచారంలో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి గ్రామపంచాయితీ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి మావల పంచాయితీ పరిధిలో ప్రచారం చేపట్టారు. నేడు మావల లో అధికార పార్టీ బలపర్చిన మావల గ్రామపంచాయితీ సర్పంచ్ అభ్యర్థి ధర్మపురి చంద్రశేఖర్ కు మద్దతుగా ఇంటింటికీ తిరుగుతూ ఫుట్ బాల్ గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు.

అలాగే ఎన్నో ఏళ్లుగా అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలమధ్యనే ఉండి సమస్యల పరిష్కారం కోసం పాటుపడిన శేఖర్ కు ఈ సారి అవకాశం ఇవ్వాలని, అధికార పార్టీ బలపర్చిన అభ్యర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని గుర్తుచేశారు. వారి వెంట కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# ఆదరించి గెలిపిస్తే.. అభివృద్ధి ఏంటో చూపిస్తాం ఎమ్మెల్యే పాయల్ శంకర్

## లక్ష్మీనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న శాసనసభ్యులు పాయల్ శంకర్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లాలోనే అతి ప్రాచీన ఆలయాల్లో ఒకటైన జైనథ్ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం జైనథ్, తరోడ, అనంత పూర్, దీపాయి గూడ కూర .గ్రామాల్లో బీజేపీ బలపరిచిన అభ్యర్థుల తరపున ప్రచారం చేపట్టారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే మంచి నాయకున్ని ఎన్నుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల్లో ఇప్పటికే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని గుర్తు చేశారు. గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో గ్రామాల్లోని సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు. బిజెపి నాయకులు చిలుకూరు జ్యోతి రెడ్డి. రాకేష్ . ముకుంద.. కరుణాకర్ రెడ్డి. రాందాస్...గ్రామస్తులు పాల్గొన్నారు.

# పర్యావరణ రహితమైన పోలింగ్ కేంద్రాలు సిద్ధం: కలెక్టర్

భువనగిరి .అమృత్ తెలంగాణ: పోలింగ్ కేంద్రాల వద్ద పచ్చని మొక్కలు, పూలతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతరావు ఓటర్లను కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మొదటి విడత పోలింగ్ జరిగే ఆలేరు , ఆత్మకూరు, బొమ్మలరామారం, రాజాపేట , తుర్కపల్లి, యాదగిరిగుట్ట మండలల్లో గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆలేరు మండలం శారాజిపేట ఆత్మకూరు మండలం సర్వేపల్లి , బొమ్మల రామారం మండలం పక్కిరుగూడెం,రాజాపేట మండలం నర్సాపూర్, యాదగిరిగుట్ట మండలం సైదాపురం గ్రామంలో గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేశారు. అందులో భాగంగా పోలింగ్ కేంద్రంలో ప్లాస్టిక్స్ రహిత వస్తువులను ఉపయోగించడం , పోలింగ్ కేంద్రం ఎంట్రెన్స్ లో పూలతో అలంకరణ,బయట నుండి బూత్ వరకు పచ్చని మొక్కలు , కొబ్బరి మట్టలతో అలంకరణ ఏర్పాటు చేయడం. వృద్ధులకి, దివ్యాంగులకు వీల్ చైర్ సౌకర్యం కల్పించడం. చిన్న పిల్లల తల్లుల కోసం ప్రత్యేకంగా కుర్చీలు ఏర్పాటు చేయడం, లంచ్ సమయంలో ప్లాస్టిక్ ప్లేట్ కి కాకుండా అరటి ఆకులు లేదా ఎండు విస్తరాకులు వాడాలని చెప్పడం జరిగింది అని జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ చెప్పారు . గ్రీన్ మోడల్ పోలింగ్ కేంద్రం లో భాగంగా ఆలేరు




మండలం శారాజీ పేట గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని చెప్పారు.ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రక్రియ మొదలు పెట్టాలని సూచించారు. ఉదయాన్నే ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం వచ్చే ఓటర్లకి పూల మొక్కలతో స్వాగతం పలకాలని సూచించారు. ఓటర్ ల పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించామన్నారు.

# పనిచేసే నాయకులకు ఓటు వేసి గెలిపించాలి

మిర్యాలగూడ :అమృత్ తెలంగాణ: ప్రజల కోసం పనిచేసే నాయకులకు ఓటు వేస గెలిపించాలని, ఎర్రజెండాతోనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. స్థానిక ఎన్నికల సందర్భంగా మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామంలో సీపీఐ(ఎం) బలపరిచిన అభ్యర్థి నగేష్ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మహిళలకు, వృద్ధులకు, యువకులకు, రైతులకు నేరుగా కలిసి సీపీఐ(ఎం) పార్టీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యం ఎర్రజెండాతోనే సాధ్యమైందని ఆనాడే గ్రామాల అభివృద్ధి కమ్యూనిస్టు పార్టీ నాయకులకు సాధ్యంలో సాగిందని గుర్తు చేశారు. ఎర్రజెండాతోనే గ్రామాల అభివృద్ధితోపాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమ, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజల కోసం పనిచేసే సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. డబ్బు మద్యం ప్రలోభాలకు గురి కాకుండా నిజమైన, నిజాయితీ గల ప్రజా సేవకులను ఈ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. లక్షలు ఖర్చుపెట్టి ఎన్నికల్లో పోటీ చేసి గెలిచాక రెట్టింపు సంపాదించుకుంటారన్నారు. కానీ ఎర్రజెండా అభ్యర్థులు అలా కాకుండా కేవలం ప్రజల కోసమే పనిచేస్తారని చెప్పారు.



వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను గెలిపించాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు చౌగాని సీతారాములు, డా మల్లు గౌతమ్ రెడ్డి, అభ్యర్థి నగేష్, చౌగాని వెంకన్న, సైదమ్మ, ఎండి అంజద్, సోమయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారి పై చర్యలు తీసుకోవాలి.

అమృత్ తెలంగాణ మెట్ పల్లి డిసెంబర్ 10: మెట్ పల్లి పట్టణం వెల్లుల్ల రోడ్డు నుండి వ్యవసాయ పనులకు రైతులు మల్లె తోటకు పోవుటకు దారి అక్రమములకు గురి కావడంతో ఈరోజు రైతులు ధర్నా చేశారు ధర్నా అనంతరం పోలీసు అధికారులు వచ్చి ఎలక్షన్స్ ఉన్నందున తర్వాత మీ సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించారు రైతులు మాట్లాడుతూ మల్లెతోటకు వ్యవసాయ పనులకు దాదాపు 300 రైతు కుటుంబాలకు దారి ఉండేదని దానిని కబ్జాకు గురవడంతో వ్యవసాయ పనులకు ఇబ్బంది కలుగుతుందని ఇటీవల ఎస్ ఆర్ ఎస్ పి కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగిందని కానీ ఇటీవల అక్రమంగా లింకు రోడ్డు కబ్జక్ గురైందని, ప్రవాహం లేని Srsp d32 ను రోడ్ గా అభివృద్ధి చేయాలి లేదా ,syno 1094 లో గల Meghana వెంచర్ లోని 40feet రోడ్ నుండి మల్లెతోట వరకు రోడ్ అభివృద్ధి చేసి రైతులకి రవాణా సౌకర్యం కలిగించాలి.దీనిని ఉన్నతాధికారులు వెంటనే స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ డైరెక్టర్ సంగు గంగాధర్,మాజీ వైస్ చైర్మన్ చంద్రశేఖర రావు, సంఘం అధ్యక్షులు పూదారి సుధాకర్ గౌడ్,అరిసెల రమేష్ బోడ్ల సాగర్, రామకృష్ణ,ఆకుల ప్రవీణ్, రవి,అంజయ్య,గాజా రాజారెడ్డి, రాహుల్,సంగు ప్రతిప్, అంజా గౌడ్,గంగాధర్ గౌడు,తదితరులు పాల్గొన్నారు.





# ఎన్నికలు పారదర్శంగా నిర్వహించాలి – జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్


కోరుట్ల అమృత్ తెలంగాణ డిసెంబర్ 10: కోరుట్ల నియోజకవర్గంలో మొదటి విడత 11వ తేదీన జరిగే 7 మండలాల్లోని గ్రామ పంచాయతీ ఎన్నికలకు పూర్తి ఏర్పాట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు.బుధవారం కథలాపూర్, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీ ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు, సిబ్బంది బాధ్యతల పంపిణీ, లాజిస్టిక్స్ ఎన్నికల మెటీరియల్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ పరిశీలనలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత, అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్, జెడ్పీ సీఈవో



గౌతంరెడ్డి, కోరుట్ల, మెట్ పల్లి ఆర్డీవోలు జివాకర్ రెడ్డి, శ్రీనివాస్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, ఎంపీడీవోలు, ఎమ్మార్వోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ఏకగ్రీవంగా ఎన్నికయిన చింతలపేట సర్పంచ్ ను సన్మానించిన బీజేపీ రాష్ట్ర నాయకులు డా, రఘు.

కోరుట్ల రూరల్ అమృత్ తెలంగాణ డిసెంబర్ 10: కోరుట్ల మండలం లో బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు ఇటీవల చింతలపేట గ్రామం లో ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ను ఘనంగా సన్మానించారు. ఇట్టి కార్యక్రమములో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుఆలేటి నరేందర్ రెడ్డి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు తుకారాం గౌడ్ ఈందురు సత్యం, గిన్నెల శ్రీకాంత్, రాజారెడ్డి భూమేష్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు డాక్టర్ రఘు మాట్లాడుతూ, ఐకమత్యంతో అభివృద్ధి సాధ్యమని సర్పంచ్తో పాటు గ్రామ పెద్దలను కూడా ఆయన



అభినందించి, బీజేపీ తరఫున అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# పెళ్లి కోరిన ప్రియురాలిని హతమార్చిన ప్రియుడు.

జగిత్యాల అమృత్ తెలంగాణ డిసెంబర్ 10: జిల్లాలోని వెల్గటూర్ మండలం స్థంభంపల్లిలో అతినారపు అలివేలు అనే మహిళను ఆమె ప్రియుడు నరేష్ (33) హత్య చేశాడు. ఐదేళ్ల క్రితం ఉపాధి కోసం హైదరాబాద్ వెళ్లిన నరేష్ కు అక్కడే అలివేలుతో పరిచయం ఏర్పడి, అది ప్రేమగా మారి అక్రమ సంబంధానికి దారితీసింది. అలివేలుకు ఇద్దరు పిల్లలుండగా, విడాకులు తీసుకున్న తర్వాత నరేష్ తో సంబంధం పెట్టుకుంది. నరేష్ భార్యకు ఈ విషయం తెలియడంతో ఆమె పిల్లలతో పుట్టింటికి వెళ్లిపోయింది. అలివేలు, నరేష్ ను పెళ్లి




చేసుకోవాలని ఒత్తిడి చేయడంతో, ఈ ఘాతుకానికి పాల్పడినట్లు డీఎస్పీ రఘుచందర్ తెలిపారు.

# ధర్నాకు దిగిన రైతులు.

## పిర్యాదు చేసిన అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదు.



మెట్ పల్లి అమృత్ తెలంగాణ డిసెంబర్ 10 : జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణంలో రైతులు ధర్నాకు దిగారు. వెల్లుల్ల రోడ్లోని ఎస్సారెస్పీ D-32 కాలువను ఆనుకుని 'మేఘన వెంచర్' నిర్మిస్తున్నారని, 40 ఫీట్ రోడ్ నుండి మల్లెతోట వరకు లింక్ రోడ్డు, హనుమాన్నగర్ కాలనీ వైపు సీసీ రోడ్డు నిర్మించి రైతులకు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కాలువను ఆనుకుని అక్రమంగా ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారని, అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు లేవని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్వే రిపోర్టులు వెంటనే అందజేసి, కాలువను రోడ్డుగా అభివృద్ధి చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు. పోలీసులు హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

# పంచాయితీ ఎన్నికలకు పోలీసు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి.

**936 సిబ్బందితో మొదటి విడత ఎన్నికలకు పోలీసు బందోబస్తు.**
**మొదటి విడతలో ఆరు మండలాలలో గ్రామపంచాయతీ ఎన్నికలు**
**పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలు.**
**38 క్రిటికల్ పోలింగ్ స్టేషన్ లలో స్పెషల్ పార్టీ బలగాలు,**
**10 షాడో పోలింగ్ స్టేషన్లో కమ్యూనికేషన్ వ్యవస్థ**
**ఇప్పటివరకు జిల్లాలో 599 వ్యక్తులు బైండోవర్**
**20 ఆయుధాల సేఫ్ డిపాజిట్**
**బందోబస్తులో పాల్గొననున్న ఫారెస్ట్, టిజిఎస్పి, ఎసిటిపిసి సిబ్బంది**
**పోలింగ్ స్టేషన్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, క్లస్టర్స్, రూట్ మొబైల్స్ లతో బందోబస్తు ఏర్పాటు.**
**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్**



అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి గ్రామపంచాయతీ ఎన్నికలకు జిల్లా పోలీసు వ్యవస్థ పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఐపిఎస్ తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా మొదటి విడతలో భాగంగా 6 మండలాలలో ఎన్నికలు జరగనుండగా అందులో 39 క్లస్టర్లు, 34 రూట్ లతో, 166 గ్రామాల నందు 225 పోలింగ్ లొకేషన్లో ఎన్నికలు జరగనున్నాయి. అందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా 938 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగింది అని తెలిపారు. ఇప్పటివరకు జిల్లా ఎస్పీ స్వయంగా 38 గ్రామాల నందు ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి, ప్రజలను ఓటు హక్కు పై అవగాహన కల్పించి నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ప్రలోభాలకు గురి కాకూడదని తెలిపారు. ఈరోజు నుండి పోలింగ్ స్టేషన్లో పరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని, ప్రజలు గుమ్మిగూడి ఉండకుండా, గొడవలకు అల్లర్లకు దారి తీయకుండా ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకొని ఇళ్లకు చేరుకోవాలని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో సమస్యలు సృష్టించేటటువంటి వారిని, ఎన్నికలను గొడవలు సృష్టించే వారిని 598 మందిని బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 20 మంది వద్ద ఉన్న ఆయుధాలను సేఫ్ డిపాజిట్ చేయడం జరిగిందన్నారు. ఈ బందోబస్తు నందు ఫారెస్ట్, టీజీఎస్పి, ఎసిటిపిసి సిబ్బంది పాల్గొంటున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మూడు విడతలలో 128(40 మొదటి విడత) క్రిటికల్ పోలింగ్ లొకేషన్స్ ఉ ఒడగా అందులో ప్రత్యేకంగా స్పెషల్ పార్టీ బలగాలచే బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎటువంటి సమాచార వ్యవస్థ లేనటువంటి 31(10 మొదటి విడత) షాడో ఏరియాలలో ప్రత్యేకంగా కమ్యూనికేషన్ వ్యవస్థ ద్వారా విహెచ్ఎఫ్ సెట్లను ఏర్పాటు చేయడం జరిగింది. బందోబస్తు ప్రక్రియలో పోలింగ్ స్టేషన్లో, క్లస్టర్లలో, రూట్ మొబైల్స్ లో, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటుచేసి ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ బందోబస్తు నందు ముగ్గురు అదనపు ఎస్పీలు, నలుగురు డిఎస్పీలు, 21 మంది సీఐలు, 48 ఎస్సై లతో, మహిళా సిబ్బంది, హోంగార్డ్స్, రిజర్వు సిబ్బంది, సాయుధ సిబ్బంది, స్పెషల్ పార్టీ బలగాలచే బందోబస్తు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని 100 మీటర్ల వద్ద 200 మీటర్ల వద్ద ప్రత్యేక నియమ నిబంధనలు ఉంటాయని వాటిని పాటించాలని, ప్రజల అనవసరంగా గుమిగూడి ఉండరాదని తెలిపారు.

పోలింగ్ కేంద్రాలలోనికి సెల్ఫోన్లు, వాటర్ బాటిల్ లు, ఇంకు బాటిల్లు, ఆయుధాలు, పెన్నులు, అగ్నికి సంబంధించిన వాటికి అనుమతులు ఉండవని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ పద్ధతిని పాటించి పోలీసులకు సహకరించాలన్నారు.

పోలింగ్ రోజు ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పోలింగ్ కేంద్రాలలోనికి అనుమతి ఇస్తారని తెలిపారు. తమ వెంట ఓటర్ ఐడి కార్డులను, గుర్తింపు కార్డులను తెచ్చుకోవాలి.

వాట్సాప్ నందు సోషల్ మీడియా నందు ఇతరులకు రెచ్చగొట్టేలా కించపరిచేలా పోస్టులు పెట్టిన వారిపై పోలీసు నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

ప్రచారాలు ముగిసిన సందర్భంలో బయట వ్యక్తులు గ్రామాలలో ఉండరాదు.

ఎలాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసులకు తెలియజేయాలని, గొడవలకు, అల్లర్లకు పాల్పడకూడదు .

ఎన్నికలు పూర్తయిన తర్వాత విజయోత్సవ ర్యాలీలు నిర్వహించరాదని, అధికారుల అనుమతితో నిర్ధారించిన రోజులలో అనుమతి తీసుకుని నిర్వహించుకోవాలి.

విజయోత్సవ ర్యాలీలలో టపాకాయలు పేల్చరాదు.

సున్నితమైన ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహిస్తూ ప్రజలలో పోలీసుల పట్ల ధైర్యం నమ్మకం పెంపొందించేందుకు కృషి చేయడం జరిగిందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేయడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినమైన చర్యలతో విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు. ఎలాంటి సమాచారం అయినా డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని సంప్రదించవచ్చు అదేవిధంగా డబ్బు, మద్యం, బహుమతులు లాంటివి పంచే క్రమంలో పోలీసులకు సమాచారం అందించాలి, పోలీసులు వారిపై కఠిన చర్యలు తీసుకుంటారని తెలిపారు.

# గ్రామాల సమగ్రాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



వలిగొండ రూరల్ అమృత్ తెలంగాణ: గ్రామాలను అన్నిరంగాలలో సమగ్రాభివృద్ధి పర్చడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని స్థానిక శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం పంచాయతీ ఎన్నికల ప్రచారంలో బాగంగా మండలంలోని టేకులసోమారం, పహిల్వాన్ పురం, సుంకిశాల, పులిగిల్ల, కేర్చిపల్లి, మొగిలిపాక, ఎం తుర్కపల్లి, లింగరాజుపెల్లి ,వలిగొండ గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులతో కలిసి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, ఒక్క ఇల్లు ఇవ్వలేదని, పేద ప్రజలను పట్టించుకోలేదని, గ్రామాలలోని పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తుందని తెలిపారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల, సన్నబియ్యం,


మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు సాగు నీటి కాల్వల అభివృద్ధి, గ్రామాలలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను గెలిపించుకుంటేనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అండతో గ్రామాలను అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి కసుబా శ్రీనివాస్ రావు, పాశం సత్తిరెడ్డి, తుమ్మల యుగంధర్ రెడ్డి, చేగురి మల్లేశం, కుంభం విద్యాసాగర్ రెడ్డి, కుంభం వెంకటపాపి రెడ్డి, మాద శంకర్, గరిసే రవి, కంకల కిష్టయ్యా తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తా



పెద్దవూర తుంగతుర్తి గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు ఆశీర్వదిస్తే నాయకుడిగా కాదు.. ప్రజల సేవకుడిగా గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థి సర్పంచ్ మెండే ముత్యాలు అన్నారు. బుధవారం వారం గ్రామంలోని పలు వార్డులలో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేస్తే గ్రామ అభివృద్ధికి అడుగులు పడ్డాయన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలనే గొప్ప లక్ష్యంతో ఉన్న ఎంఎల్ఏ కుందూరు జయవీర్ రెడ్డి సహకారంతో గ్రామ అభివృద్ధికి అధిక నిధులు తీసుకువచ్చి మండలంలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు. గ్రామాన్ని మినీ ట్యాంక్ బాండు గా ఏర్పాటు చేస్తా,యువతకు స్టడీ హాల్,గ్రామం లో గ్రంథాలయం ఏర్పాటు చేసి మండలం లోనే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని తెలిపారు.

# రుహాని టాలెంట్ గుర్తించాల్సిందే..!



చి.ల.సౌ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ రుహాని శర్మ. ఆ సినిమాలో స్ట్రాంగ్ ఉమెన్ గా రుహాని నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఒక్క మూవీతోనే యూత్ లో రుహానికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఆ తర్వాత రుహాని హిట్ సినిమాలో కూడ నటించింది. శైలేశ్ డైరక్షన్ లో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన హిట్ మూవీ కూడా అమ్మడి ఖాతాలో మరో హిట్ పడేలా చేసింది. ఆ తర్వాత డర్టీ హరి నూటొక్క జిల్లాల అందగాడు సినిమాల్లో కూడా నటించింది ఈ భామ. ఇక్కడే కాకుండా బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోలో కూడా రుహాని అదరగొట్టేసింది. ప్రస్తుతం ఆగ్రా మీట్ క్యూట్ సినిమాల్లో నటిస్తున్న రుహాని శర్మ గ్లామర్ షో చేయడంలో మాత్రం వెనకడుగు వెయట్లేదు. అమ్మడు చేస్తున్న ఈ షోకి రోజు రోజుకి తన ఫాలోవర్స్ పెరుగుతూ వస్తున్నారు. స్కిన్ షోలో నావెల్టీని జోడీస్తూ రుహాని చేస్తున్న ఫోటో షూట్ కి ప్రత్యేక ఆకర్షణ అవుతున్నారు నెటిజెన్లు. అంతేకాదు లేటెస్ట్ గా ఓ సాంగ్ కి డ్యాన్స్ చేస్తూ వీడియో చేసింది అమ్మడు. ఆ వీడియోని తన ఇన్ స్టా రీల్స్ లో షేర్ చేసింది. ఛాన్స్ దొరికితే ఎలాగోలా ప్రేక్షకులను మెప్పించాలని చూస్తున్న రుహాని శర్మ ప్రయత్నాలు వర్క్ అవుట్ అవుతున్నాయని చెప్పొచ్చు. అందం అభినయం రెండు కలగలిపి ఉన్న రుహానికి ఇంకా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదని చెప్పొచ్చు. తనకి ఇచ్చిన పాత్రలో మెప్పిస్తూ వస్తున్న రుహాని శర్మ స్టార్ సినిమా ఛాన్సుల కోసం ఎదురుచూస్తుంది. లేటెస్ట్ ఇన్ స్టా రీల్స్ తో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన రుహాని శర్మ.

# ఈ వెయిటింగ్ దేనికోసం అమ్మడు..?



రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సీతారామం సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మెప్పించిన బ్యూటీ మృణాల్ ఠాకూర్ అంతకుముందు బాలీవుడ్ సీరియల్స్ తో పాటు సినిమాలు కూడా చేసినా రాని క్రేజ్ అమ్మడికి సీతారామం తో వచ్చింది. సినిమాలో సీతామహాలక్ష్మి, నూర్జహాన్ పాత్రల్లో మృణాల్ అదరగొట్టేసింది. టాలీవుడ్ కి మరో స్టార్ హీరోయిన్ వచ్చిందని అందరు ఫిక్స్ అయ్యారు. సీతారామం తర్వాత నానితో హాయ్ నాన్న సినిమా చేసింది అమ్మడు. ఆ సినిమాలో కూడా తన నటనతో ఇంప్రెస్ చేసింది. రెండు బ్యాక్ టు బ్యాక్ హిట్లతో మృణాల్ అదరగొట్టగా ఇక టాలీవుడ్ లో అమ్మడికి తిరుగులేదని అనుకున్నారు. సూపర్ ఛాన్స్ కొట్టేసిన శివానీ కానీ విజయ్ దేవరకొండతో చేసిన ఫ్యామిలీ స్టార్ సినిమా డిజప్పాయింట్ చేసింది. ఆ సినిమా హిట్ అయితే పరిస్థితి ఎలా ఉండేదో కానీ ఆ సినిమా ఫ్లాప్ అవ్వడం వల్ల మృణాల్ కెరీర్ రిస్క్ లో పడింది. రెండు హిట్లు పడినప్పుడు కాదు ఒక్క ఫ్లాప్ పడగానే బ్యాడ్ లక్ వెంటాడుతుంది. అందుకే తెలుగులో అమ్మడికి చేతిదాకా వచ్చిన సినిమాలు చేజారిపోయాయి. పోనీ బాలీవుడ్ లో ఏమైనా వరుస ఆఫర్లు ఉన్నాయా అంటే అక్కడ అరకొర అవకాశాలే తప్ప పెద్దగా ఛాన్స్ లు రావట్లేదు. ఐతే తెలుగులో కొన్ని ఆఫర్లు వస్తున్నా కూడా మృణాల్ వాటిని వెయిటింగ్ లో పెట్టినట్టు తెలుస్తుంది. మరి కెరీర్ అటు ఇటుగా ఉన్నప్పుడు కూడా ఈ వెయిటింగ్ లు గట్రా దేనికన్నది అర్థం కావట్లేదు. ఐతే ఒక ఆఫర్ కి ఓకే చెప్పాక దానికంటే బెటర్ ఆఫర్ వస్తే కష్టం కదా అని మృణాల్ భావిస్తుంది. ఐతే అలా వెయిట్ చేస్తూ ఆఫర్లను హోల్డ్ లో పెడుతూ వస్తే ఇక ఉన్న ఆ ఒక్క ఛాన్స్ కూడా చేజారే అవకాశం ఉంటుంది. కథల విషయంలో నచ్చక వెయిట్ చేయడం మంచి విధానమే కానీ మరీ మృణాల్ ఠాకూర్ ఇలా రెండు హిట్లు ఒక ఫ్లాప్ పడగానే డీలా పడిపోవడం ఆమె ఫ్యాన్స్ ని కన్ ఫ్యూజ్ చేస్తుంది. మృణాల్ మళ్లీ తిరిగి తెలుగులో వరుస సినిమాలు చేయాలని ఆమె ఫాలోవర్స్ కోరుతున్నారు. ఐతే సినిమాల పరంగా దూరంగా ఉంటున్నా అమ్మడు ఫోటో షూట్స్ తో ఆడియన్స్ కు రెగ్యులర్ గా టచ్ లోనే ఉంటుంది. తప్పకుండా మృణాల్ కి మళ్లీ మంచి అవకాశాలు రావాలని ఆమె ని ఇష్టపడే ఆడియన్స్ కోరుతున్నారు.

# అమ్మకు అచ్చు గుద్దిన అందం హీరోయిన్గా!



కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. కోలీవుడ్ లో ఇప్పటికే మామ్ క్రేజ్ తో కొంత మంది భామలు హీరోయిన్లగా ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. రాధ కుమార్తెలిద్దరు కార్తీక, తులసి ఇద్దరు ఎంట్రీ ఇచ్చారు. కానీ ఇండస్ట్రీలో వాళ్లు సక్సెస్ కాలేదు. కొన్ని సినిమాలు చేసి వెనుదిరిగారు. అలాగే యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య కూడా లాంచ్ అయింది. కానీ ఆమె కూడా నిలదొక్కుకోలేకపోయింది. వివాహం చేసుకుని ఓఇంటిదైంది. కార్తిక కూడా పెళ్లి చేసుకుని స్థిరపడింది. ఇలా కెలికితే కొంత మంది భామల పేర్లు తెరపైకి వస్తాయి. అయితే ఇప్పుడా సెంటిమెంట్ ని బ్రేక్ చేస్తూ ముందకు సాగాల్సిన బాధ్యత ఈ నయ వారసురాళ్లపై ఉంది. సుందర్ .సి-ఖుష్బూలకు ఇద్దరు అందమైన కుమార్తెలు అవంతిక, ఆనందిత ఉన్నారు. అవంతిక అయితే అచ్చంగా అమ్మనే పోలి ఉంటుంది. ఖుష్బూ నోట్లో నుంచి ఊడిపడినట్లే ఉంటుంది. ఇటీవలే ఇద్దరు చదువులు కూడా పూర్తి చేసారు. ఈ నేపథ్యంలో అవంతిక మ్యాకప్ వేసుకోవడానికి రెడీ అవుతోంది. తాజాగా అమ్మడు ఓ ఫోటోషూట్ లో పాల్గొంది. బ్రౌన్ కలర్ బ్లౌజ్ పై షర్ట్ ధరించి నేలపై కూర్చుని కెమారాకి వివిధ భంగిమల్లో ఫోజులిచ్చింది. కవ్వించే కిల్లర్ లుక్ లో కట్టిపడేసింది. అమ్మడి ఎదపై సొగసైన టాటూ తో వావ్ అనిపించింది.






అన్వేషి జైన్ హాట్ ఇన్ వైట్

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com